# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 23-01-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ముడి జనపనార–జూట్‌కు కనీస మద్దతు ధర 315 రూపాయల పెంపునకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.**
2. **గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు.**
3. **ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ సంస్థ 'హెచ్‌సీఎల్' హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుందని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.**
4. **రాష్ట్రవ్యాప్తంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.**
5. **తెలంగాణలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.**

=========================

ముడి జనపనార–జూట్‌కు 2025–26 మార్కెటింగ్ సీజన్‌కు గాను కనీస మద్దతు ధర 315 రూపాయల పెంపునకు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన నిన్న ఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశ నిర్ణయాలను మంత్రి పాత్రికేయులకు వివరించారు. ముడి జనపనారకు క్వింటాలుకు ఐదు వేల 650 రూపాయలు అందించనున్నామని తెలుపుతూ,

వాయిస్ .. 21 సెకన్లు

అలాగే జాతీయ ఆరోగ్య మిషన్‌ను మరో ఐదేళ్లు పొడిగించాలని కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించిందన్నారు. ఈ మిషన్ వల్ల గత పదేళ్లలో దేశవ్యాప్తంగా కోట్లమంది ప్రజలు ప్రయోజనం పొందారని పీయూష్ గోయల్ చెప్పారు.

-------------------------

గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. స్విట్జర్లాండ్ లోని దావోస్‌లో కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ నిన్న నిర్వహించిన

కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, భారత్ నుంచి ఈ సదస్సులో పాల్గొంటున్న రాష్ట్రాలన్నీ పెట్టుబడుల కోసం పోటీ పడుతూనే, పరస్పరం ప్రోత్సహించుకుంటున్నాయని తెలిపారు. సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ ప్రయోజనాలు పొందుతోందని చంద్రబాబు నాయుడు తెలుపుతూ,

వాయిస్ .. 32 సెకన్లు

ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఇతర కేంద్రమంత్రులు, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల మంత్రులు పాల్గొన్నారు.

---------------------------

దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం పలు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీల సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పలు కీలక ఒప్పందాలు జరిగాయని అధికారులు తెలిపారు. ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ సంస్థ 'హెచ్‌సీఎల్' హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుందని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో హెచ్‌సీఎల్ సేవల విస్తరణను ముఖ్యమంత్రి స్వాగతించారు. వచ్చే నెలలో కొత్త సెంటర్‌ను ప్రారంభించాలని ఆహ్వానించారు. స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు హైదరాబాద్‌లోని టెక్నాలజీ, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.

---------------------------

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కోరారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి పాఠశాల పరిసరాలను ఆమె శుభ్రం చేశారు. అనంతరం సంధ్యారాణి పాత్రికేయులతో మాట్లాడుతూ దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో మూడవ శనివారం "స్వచ్ఛత" కోసం కేటాయించామని చెప్పారు. ప్రతి నెల ఒక ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఆమె వెల్లడించారు.

---------------------------

రాష్ట్రవ్యాప్తంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఎన్టీఆర్ జిల్లావ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేసిన 1000 సీసీ కెమెరాలను డిజిపి ద్వారకా తిరుమల రావుతో కలిసి విజయవాడలో మంత్రి నిన్న ప్రారంభించారు. అలాగే స్టేషన్ల వారీగా ఏర్పాటుచేసిన సురక్ష కమిటీలను ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో నేరరహిత సమాజానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రాన్ని మరింత సురక్షితంగా, భద్రతగా ఉంచేందుకు సీసీ కెమెరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొంటూ,

వాయిస్ .. 37 సెకన్లు

---------------------------

స్వాతంత్ర్యోద్యమ కాలంలో చలో ఢిల్లీ, జైహింద్ నినాదాలతో యువతను దేశభక్తి పట్ల ప్రేరేపించిన నేతాజీ

సుభాష్ చంద్ర బోస్ 128వ జయంతిని పరాక్రమ్ దివస్‌గా ఈరోజు జరుపుకుంటున్నాం. ప్రస్తుత ఒడిషాలోని కటక్ లో 1897 జనవరి 23 తేదీన జన్మించిన ఆయన... ఇంగ్లాండ్‌లో ఉన్నత విద్య అభ్యసించి ఇండియన్ సివిల్ సర్వీస్ కు ఎంపికైనప్పటికీ దేశంకోసం దానిని త్యజించారు. స్వదేశానికి తిరిగి వచ్చిన ఆయన మహాత్మా గాంధీ నాయకత్వంలో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు.నేతాజి సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ని ఉద్దేశించి.. దేశ స్వాతంత్రం కోసం తపనను వ్యక్తం చేసిన సందర్భాన్ని ఒకసారి గుర్తు చేసుకుందాం......

వాయిస్ 30 సెకన్లు

---------------------------

ఇంగ్లాండ్ – భారత్ జట్ల మధ్య 5 క్రికెట్ మ్యాచ్‌ల టీ20 సిరీస్ లో భాగంగా నిన్న కోల్ కతా ఈడెన్ గార్డెన్స్‌లో మొదటి మ్యాచ్ జరిగింది. టాస్ ఓడి బౌలింగ్ చేయగా.. బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు 20 ఓవర్లలో 132 పరుగులను చేసి ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్ చేసిన భారత్ 12.5 ఓవర్లలో 3 వికెట్ల నష్టంతో 133 పరుగులు చేసి విజయం సాధించింది. రెండో టీ20 మ్యాచ్ ఈ నెల 25వ తేదీన చెన్నైలో జరుగుతుంది.

---------------------------

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్‌లో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో ఆయన నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రేషన్ కార్డుల ద్వారా ఆరు కిలోల సన్నబియ్యం ఉచితంగా ఇవ్వనున్నామని పేర్కొన్నారు. నారాయణ పూర్ రిజర్వాయర్ సకాలంలో పూర్తిచేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలుపుతూ,

వాయిస్ .. 32 సెకన్లు

---------------------------

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. హైదరబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో ఆమె నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ప్రత్యేక కమిషన్ నివేదిక సిద్ధం చేసిందని.. తెలిపారు. నివేదికను ముఖ్యమంత్రి ఆమోదం పొందిన తర్వాత 'గ్రామ పంచాయతీలకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

=====================